# పత్తికొండలో జరుగుతున్న కార్మికుల చట్టాల పునరుద్ధరణ కోసం ఫిబ్రవరి 12 న సమ్మెను జయప్రదం చేయండి

● సిఐటియు మండల కార్యదర్శి జి, శ్రీరాములు



**తుగ్గలి ఫిబ్రవరి 10 ( వార్తాపత్రిక):-**తుగ్గలి మండల కేంద్రంలో సిఐటియు మండల కార్యదర్శి కార్మికులతో మాట్లాడుతూ పత్తికొండలో ఫిబ్రవరి 12వ తేదీ ఉదయం 10 గంటలకు సిపిఎం పార్టీ ఆఫీసు నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం అంబేద్కర్ సర్కిల్ దగ్గర సభ నిర్వహించనున్నారు అని సి ఐ టి యు మండల కార్యదర్శి జి, శ్రీరాములు అన్నారు,ఫిబ్రవరి 12వ తేదీ కార్మిక వర్గం పెద్ద ఎత్తున సమ్మెలో పాల్గొనాలని తెలిపారు. ప్రధానంగా లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, పాత చట్టాలను పునరుద్ధరించాలని, విద్యుత్ ప్రైవేటీకరణ చేసే విద్యుత్ చట్టం 2025ను రద్దు చేయాలని, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు బాగా ఉపయోగపడుతున్న మహాత్మా గాంధీ గ్రామీణ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి విబీజీ రాంజీ పథకాన్ని ప్రవేశపెట్టి 40% రాష్ట్ర ప్రభుత్వాలపై భారం వేయడంతో కేంద్ర ప్రభుత్వం కేటాయించవలసిన నిధులను కూడా సగమే కేటాయించడం భారతదేశానికి స్వాతంత్రం తీసుకురావడంలో కీలకంగా వ్యవహరించిన మహాత్మా గాంధీ పేరును కూడా జీర్ణించుకోలేని మత ఉన్మాదులు మహాత్మా గాంధీని చంపిన వారసులు ఎంజిఎన్ఆర్ఇజిసిని ప్రజలకు అందకుండా అడ్డుకున్నారని తెలిపారు. కావున తక్షణమే కార్మికులు ఉద్యోగులు కష్టజీవులైన పేద రైతులు, వ్యవసాయ కూలీలు 12వ తేదీ పత్తికొండలో జరిగే జాతీయ సార్వత్రిక సమ్మెలో పెద్ద ఎత్తున పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని డిమాండ్ చేశారు.కార్మికులు 1926 సంవత్సరం నుండి పోరాడి సాధించుకున్న 29 రకాల చట్టాలను కేంద్రంలోని బిజెపి అధికారంలోకి వచ్చాక 2019 లో వేతనాల కోడు, 2022లో మరో మూడు కోడ్స్ తీసుకువచ్చి మొత్తం 29 రకాల చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్స్ గా తీసుకురావడం వల్ల కార్మికులు అనేక పోరాటాలు చేసి సాధించుకున్న చట్టాలన్నీ ఆవిరైపోయి కార్మికులను యజమానులకు బానిసలుగా మార్చి వేశారని సిఐటియు మండల కార్యదర్శి జి, శ్రీరాములు తెలిపారు. మరియు ఆయన మాటాడుతూ నవంబర్ 21 నరేంద్ర మోడీ ప్రభుత్వం లేబర్ కోడ్స్ నోటిఫై చేస్తూ సర్కులర్ జారీ చేయడంతో. తక్షణమే కార్మికులు ఉద్యోగులు కష్టజీవులైన పేద రైతులు, వ్యవసాయ కూలీలు 12వ తేదీ పత్తికొండలో జరిగే సమ్మెలో పెద్ద ఎత్తున పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని డిమాండ్ చేశారు.

# హంద్రీనీవా ప్రధాన కాలువ క్రింద ఉన్న పందికోన,కృష్ణగిరి రిజర్వాయర్లు కుడి, ఎడమ కాలువలు స్థిరికరణ పనులు, పంట కాలువలు పూర్తి చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ లో నిధులు కేటాయించి జిల్లా లో లక్ష ఎకరాలుకు సాగునీరు అందించాలి

● సీపీఐ జిల్లా కార్యదర్శి బి. గిడ్డయ్య డిమాండ్



**పత్తికొండ ఫిబ్రవరి 10 ( వార్త పత్రిక ):-**హంద్రీనీవా ప్రధాన కాలువ క్రింద ఉన్న పందికోన, కృష్ణగిరి రిజర్వాయర్లు కుడి, ఎడమ కాలువలు స్థిరకరణ పనులు, పంట కాలువలు నిర్మాణం చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ బడ్జెట్ లో నిధులు కేటాయించి జిల్లాలో లక్ష ఎకరాలకు సాగునీరు అందించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి బి. గిడ్డయ్య డిమాండ్ చేసారు.

మంగళవారం కర్నూలు జిల్లా పత్తికొండ లో సీపీఐ, ఎ. పి. రైతు సంఘం ఆధ్వర్యంలో స్థానిక నాలుగు స్తంబాలు దగ్గర ప్రధాన రహదారిలో ధర్నా కార్యక్రమం నిర్వహించరు.ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా హాజరైన బి. గిడ్డయ్య మాట్లాడుతు పందికోన, కృష్ణగిరి దగ్గర రిజర్వాయర్లు క్రింద ఉన్న కుడి, ఎడమ కాలువ స్థిరకరణ పనులు చేపట్టి పూర్తి చేయాలనీ అయన కోరారు. ఈ పనులు పూర్తి చేసేదానికోసం రెండు వందల పదిహేను కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని అప్పటి జిల్లా కలెక్టర్ రాష్ట్ర ప్రభుత్వనికి నివేదిక పంపారాని గుర్తు చేసారు. ఆ నివేదికను జలవనరులు ధ్వారా పంపాలని రాష్ట ప్రభుత్వం వెనక్కు పంపిందని చెప్పారు. జలవనరుల శాఖ వారు తిరిగి అ నివేదికను రాష్ట్ర ప్రభుత్వం కు పంపించిందని చెప్పారు. జలవనరులు శాఖ వారు పంపించిన నివేదికను కూడా రాష్ట ప్రభుత్వం వెనక్కు పంపించిందని ఆందోళన వ్యక్తం చేసారు. రాష్ట ప్రభుత్వంకు చేయాలనే శిత్త శుద్ధి ఉంటే ఎలాంటి నివేదికలు అవసరం లేదని గుర్తు చేసారు.ప్రధాన మంత్రి కర్నూలు జిల్లా పర్యటన వచ్చినప్పుడు జి. ఎస్. టి. సంబరాలు పేరుతో 4 వందల కోట్ల రూపాయలు ప్రజా ధనం ఖర్చు చేసారని తెలిపారు. ఇలా అనవసరం అయిన వాటికీ ప్రజా ధనాన్ని వృధాగా ఖర్చు చేస్తున్నారని చేప్పారు. పత్తికొండ ఎం ఎల్. ఎ. కె. ఇ. శ్యామ్ కుమార్ రేపటి నుంచి జరగ బోయే అసెంబ్లీ సమావేశల్లో కుడి, ఎడమ కాలువలు స్థిరకరణ పనులకు నిధులు కేటాయించాలని మాట్లాడాలని కోరారు. గతంలో 68 చెరువులు కు హంద్రీనీవా కాలువ ధ్వారా నీళ్లు నింపుతామని చెప్పారని ఎ ఒక్క చెరువు నిండలేదని చెప్పారు.ఈ విషయాలు పైన పత్తికొండ ఎం ఎల్. ఎ. కె. ఇ. శ్యామ్ కుమార్ అసెంబ్లీ లో మాట్లాడాలని కోరారు.




పత్తికొండ ప్రాంతం గత అనేక సంవత్సరాలనుండి వర్షాలు రాక, వచ్చిన అరకొర వర్షాలుకే రైతులు విత్తనాలు వేసి మొలకలు దశలోనే ఎండిపోతు తీవ్రంగా నష్టపోతు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్న విషయం అందరికి తెలిసిన విషయమే అన్నారు. గత 40 సంవత్సరాలనుండి కృష్ణ జాలాలు రాయలసీమకు మల్లించాలని అందులో పత్తికొండ ప్రాంతానికి సాగునీరు, త్రాగునీరు అందించాలని సీపీఐ పార్టీ అనేక పోరాటాలు చేసిన ఫలితంగానే హంద్రీనీవా ప్రాజెక్టు పందికోన, కృష్ణగిరి ల దగ్గర రిజర్వాయర్లు నిర్మాణం జరిగిందన్నారు. ప్రస్తుతం మనకళ్ళముందే హంద్రీనీవా కాలువ నిండుగా పరుచున్నప్పటికి, పాలకుల నిర్లక్ష్యం కారణంగా పంటపొలాలు కు నీళ్లు ఇవ్వలేని పరిస్థితి దాపూరించింది ఈ రిజర్వాయర్లు నుండి కుడి, ఎడమ కాలువలు ధ్వారా లక్ష ఎకరాలకు సాగునీరు ఇవ్వాలసి ఉందన్నారు. కుడి, ఎడమ కాలువలు స్టిరికరణ పనులు, పంట కాలువలు పూర్తి చేయుటకు రేపుటి నుండి జరగబోయే అసెంబ్లీ సమావేశాల్లో బడ్జెట్ లో నిధులు కేటాయించి జిల్లాలో లక్ష ఎకరాలుకు సాగునీరు అందించాలని కోరారు.ఎడమ కాలువ పనులు అర్ధంతరంగా నిలిచి పోవడంతో కాలువకు నీళ్లు ఇవ్వని కారణంగా దూదేకొండ, కోతిరాళ్ల, కనకదిన్నె, ఆర్. మండగిరి, జె. అగ్రహారం, పత్తికొండ, చిన్నహుల్తీ, జూటూరు, ముత్తుకూరు రైతులకు అన్యాయం జరుగుతుంద న్నారు. అలాగే ఎడమ కాలువను పొడిగించడం ధ్వారా హోసూరు, పెద్దహుల్తీ, అటికెలాగుండు, బిల్లే కల్లు, పుప్పాల దొడ్డి, కైరుప్పల మీదుగా వెంగాళాయాదొడ్డి చెరువు వరకు పొడిగించే దానికి అవకాశం ఉందని ఆ శాఖ ఇంజనీర్లు చెపుతున్నారని తెలిపార పందికోన, కృష్ణగిరి రిజర్వాయర్లు క్రింద అసంపూర్తిగా ఉన్న కుడి, ఎడమ కాలువ స్థిరకరణ పనులు పూర్తి చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ లో నిధులు కేటాయించి జిల్లాలో లక్ష ఎకరాలకు సాగునీరు అందించాలని డిమాండ్ చేస్తున్నామని చెప్పారు.సీపీఐ పట్టణ కార్యదర్శి ఎన్. రామాంజినేయులు అధ్యక్షుతన జరిగిన ఈ కార్యక్రమం లో పత్తికొండ మండల సీపీఐ కార్యదర్శి యు. కారుమంచి, రైతు సంఘం నియోజకవర్గం కార్యదర్శి బి. సురేంద్ర కుమార్, సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఎం. కారన్న, ఎన్. కృష్ణయ్య, కె. పెద్ద ఈరన్న, ఈ. గిడ్డయ్య గౌడ్, జి. నెట్టేకాంటయ్య, ఏఐటీయూసీ తాలూకా కార్యదర్శి రంగన్న రైతు సంఘం మండల అధ్యక్షులు, కార్యదర్శి సిద్దేశ్వర, పెద్ద ముని, సీపీఐ మండల సహాయ కార్యదర్శి జె. ఖాసీం,పార్టీ ప్రజా సంఘాల నాయకులు మాదన్న,ఎం. కె. సుంకన్న, వి. రవికుమార్, చిన్నముని, నాగేంద్ర, గుండు బాషా,తదితరులు పాల్గొన్నారు.అనంతరం ఆర్ డి. ఓ. కార్యాలయం అధికారికి మెమోరాండం సమర్పించారు.

# ఉద్యోగ కార్మిక రైతు సంఘాల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ



**కర్నూల్ ఫిబ్రవరి 10 ( వార్తాపత్రిక ):-**సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని బైక్ ర్యాలీ. లేబర్ కోడ్లను రద్దు చేయాలని, 44 కార్మిక చట్టాలు అమలు చేయాలని, నూతన విత్తన చట్టాన్ని నూతన విద్యుత్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని, వి బి జి రామ్ జి ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని కొనసాగించాలని ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని ప్రధాన డిమాండ్లతో

కేంద్ర కార్మిక సంఘాలు, అఖిలభారత రైతు కిసాన్ సంయుక్త మార్చారు ఈనెల 12 తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సంబంధ విజయవంతం చేయాలని ఈరోజు ఉదయం 11 గంటలకు బళ్లారి చౌరస్తా నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ఉద్యోగ కార్మిక రైతు సంఘాల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ బైక్ ర్యాలీ నీ ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ కార్యదర్శి ఎన్.క్రిష్ణయ్య సిపిఎం మండల కార్యదర్శి సి.వెంకటేశ్వర రెడ్డి లు జెండా ఊపి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా డిప్యూటీ కార్యదర్శి ఎన్.కృష్ణయ్య సి ఐ టి యు మండల కార్యదర్శి రవిచంద్ర ,రైతు సంఘం కార్యదర్శి బి సురేంద్ర కుమార్ లు మాట్లాడుతూ బ్రిటిష్ కాలం నుండి భారతదేశ కార్మిక వర్గం త్యాగాలు పోరాటాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాల రద్దు వెనుక బిజెపి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కార్పొరేట్ శక్తుల కుట్ర దాగి ఉన్నదని ఈ లేబర్ కోడలు వలన దేశాల కార్మిక వర్గానికి ఎనిమిది గంటల పని విధానం ఉద్యోగ భద్రత ఈవినింగ్ పెట్టుకునే అధికారం సమ్మె హక్కు లాంటి అనేక హక్కుల కోల్పోయి ఏ జమానులకు కార్మికుల ఆధునిక బానిసలుగా మారే ప్రమాదం ఉందని అందుకే లేబర్ కోర్లు రద్దు అయ్యేంతవరకు పోరాటాలు కొనసాగించాల్సిందని వారు తెలిపారు. బిజెపి పార్టీ అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలు అయినప్పటికీ దేశంలో జరుగుతున్న రైతాంగ ఆత్మహత్యలను నివారించడంలో విఫలం చెందిందని అలాగే భారతదేశ వ్యవసాయ రంగం అభివృద్ధి చెందాలంటే రైతాంగ సమస్యల పరిష్కారం కావాలండి రైతుల పండించిన పంటకు కనీసం మద్దతు ధర చట్టాన్ని తేవాలని స్వామినాథన్ సిఫారసులు అమలు చేయాలని వారు ఈ సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. దేశంలో గ్రామీణ ప్రజల పేదరికం పోయేందుకు యూపీఏ ప్రభుత్వంలో కమ్యూనిస్టులు కాంగ్రెస్ హయాంలో తీసుకొచ్చినటువంటి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని తూర్పు పొడుస్తూ ఉపాధి హామీ పథకాన్ని తీసుకురావడం వల్ల ప్రజలు కొరిగేదేమీ లేదని తక్షణమే విబిజి రాంజీ పథకాన్ని రద్దు చేసి 2005 జాతీయ ఉపాధి హామీ గ్రామీణ పథకాన్ని వంద రోజుల నుండి 200 రోజులకు పని దినాలు పెంచి,ప్రతి కార్మికునికి రోజుకి 600 రూపాయలు కూలీలు చెల్లించాలని ఫిబ్రవరి 12న జరుగు దేశ సార్వత్రిక సమ్మెలో పెద్ద ఎత్తున పత్తికొండ లో ఉద్యోగులు, కార్మికులు రైతులు, వ్యవసాయ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని వారుపిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ తాలూకా అధ్యక్షులు కార్యదర్శి, జి . నెట్టకంటయ్య హెచ్ రంగన్న సిపిఐ ,సిపిఎం మండల కార్యదర్శి కారుమంచి ,వెంకటేశ్వర్ రెడ్డి తుగ్గలి సిపిఐ మండల కార్యదర్శి ఎస్ సుల్తాన్ వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి ఎం కారన్న, సిపిఐ పట్టణ కార్యదర్శి ఎన్ రామాంజనేయులు ఏఐటీయూసీ తాలూకా గౌరవ, డిప్యూటీ, ఉపాధ్యక్షులు మాదన్న, గుండు బాషా రాజప్ప, రైతు సంఘం మండల కార్యదర్శి సిద్ధి లింగప్ప సిపిఐ మండల సహాయ కార్యదర్శులు జోలపురం కాశి, కే పెద్ద వీరన్న, ఈ గిడ్డయ్య గౌడ్ చిన్న వ్యాపారస్తుల సంఘం నాయకులు శ్రీనివాసులు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు చిన్న ముని, బుజ్జులు దూదేకొండ పందికోన కొత్తపల్లి పార్వతి కొండ సిపిఐ శాఖ కార్యదర్శులు ఆంజనేయ రవి

హనుమంతు నాగేంద్ర,హమాలీ కార్మికులు ఆటో కార్మికులు తదితరులు వహించారు.

# వాస్తు ప్రకారం జీతం రాగానే అప్పులు తీరుస్తున్నారా అయితే ఇలా చేయండి..



చాలామందికి జీతం రాగానే ఒకటే టెన్షన్.. ఎప్పుడు అప్పులు తీర్చేద్దామా అని ఆత్రుతలో జీతం పడగానే సగం కంటే ఎక్కువ మొత్తాన్ని అప్పులకే కేటాయిస్తుంటారు. అయితే, వాస్తు శాస్త్రం ప్రకారం జీతం పడిన వెంటనే అప్పు తీర్చడం వల్ల కొన్ని ప్రతికూలతలు ఉన్నాయని మీకు తెలుసా దీనివల్ల ఆర్థిక ఇబ్బందులు తగ్గకపోగా, మరింత పెరుగుతాయని వాస్తు నిపుణులు హెచ్చరిస్తున్నారు.లక్ష్మీ దేవికి అవమానంహిందూ ధర్మం ప్రకారం సంపా దనను లక్ష్మీ స్వరూపంగా భావిస్తాం. జీతం రాగానే ఆ డబ్బును శుభ కార్యాలకో, ఇంట్లో అవసరాలకో వాడకుండా నేరుగా అప్పుల వాడి చేతిలో పెట్టడం అంటే.. వచ్చిన లక్ష్మిని గౌరవించకుండా బయటకు పంపడమే అని అర్థం. దీనివల్ల ఇంట్లో ధన ప్రవాహం తగ్గిపోతుంది.'శూన్య' హస్తం వద్దుజీతం పడిన మొదటి రోజే మీ అకౌంట్ లేదా జేబు ఖాళీ కాకూడదు. అప్పు తీర్చడం వల్ల మీ దగ్గర డబ్బు శూన్యం అయితే, ఆ నెలంతా మీకు ఆర్థికంగా 'శూన్య కాలం' నడుస్తుందని శాస్త్రం చెబుతోంది. ఇది మనశ్శాంతిని దెబ్బతీస్తుంది.

ఈ చిట్కాలు పాటించండి ఉప్పు లక్ష్మీదేవి సోదరిగా భావిస్తారు.ఇది ఇంట్లో నెగటివ్ ఎనర్జీని తీసేసి ధనాన్ని ఆకర్షిస్తుంది.

జీతం డబ్బులతో ఇంట్లోకి మొదటిగా కళ్లుప్పు కొనడం మహా పవిత్రం.అప్పులు తీర్చడానికి మంగళవారం అత్యంత అనుకూలమైన రోజు.జీతం పడిన వెంటనే కాకుండా, కనీసం ఒక రోజు తర్వాత అప్పు చెల్లించడం మంచిది. అప్పు తీసుకునేటప్పుడు నైరుతి దిశలో కూర్చుని తీసుకోవద్దు.అప్పు తీర్చేటప్పుడు ఉత్తర లేదా తూర్పు దిశ వైపు తిరిగి డబ్బులు ఇవ్వడం వల్ల మళ్ళీ అప్పులు చేయాల్సిన అవసరం రాదు.జీతం డబ్బును ఇంటికి తెచ్చాక మొదట ఇంట్లోని పూజా గదిలో లేదా బీరువాలో కొద్దిసేపు ఉంచండి.ఆ డబ్బుకు పసుపు, కుంకుమ అద్ది నమస్కరించుకోవడం వల్ల 'ధన వృద్ధి' కలుగుతుంది.

అప్పు తీర్చడం ధర్మమే, కానీ అది మీ ఆర్థిక మూలాలను దెబ్బతీయకూడదు.జీతం రాగానే అందులోంచి కొంత మొత్తాన్ని (అది 10 రూపాయలైనా సరే) దేవుడి హుండీకో లేదా ధర్మ కార్యానికో తీసి పక్కన పెట్టండి. దీనివల్ల ధనానికి శుభత్వం చేకూరు తుంది.జీతం రాగానే లక్ష్మీ దేవిని మీ ఇంట్లోకి ఆహ్వానించి, ఆ తర్వాతే బాధ్యతలను నెరవేర్చండి. దీనివల్ల మీ సంపాదన అభివృద్ధి చెందుతుంది.

# మార్చినెలలో మీనరాశిలో శుక్ర చంద్రుల యుతి.. వీరికి తిరుగులేని ఖ్యాతి



జ్యోతిష శాస్త్రంలో నవ గ్రహాలు నిర్దిష్ట కాలమానం ప్రకారం ఒక రాశి నుంచి మరొక రాశిలోకి సంచారం చేస్తుంటాయి. ఇవి వివిధ రాజ యోగాలను అరుదైన కలయికలను సృష్టిస్తాయి. ఇక మార్చి నెలలో శుక్రుడు మరియు చంద్రుడు అరుదైన కలయిక కొన్ని రాశుల వారికి శుభ ఫలితాలను ఇస్తోంది. శుక్రుడు మార్చి రెండవ తేదీన తెల్లవారుజామున ఒంటి గంటకు మీన రాశిలోకి ప్రవేశిస్తాడు.శుక్ర చంద్రుల యుతి.. అదృష్ట రాశులు26వ తేదీ వరకు శుక్రుడు మీనరాశిలోనే ఉంటాడు. ఇక మార్చి 18వ తేదీన రాత్రి 11గంటలకు చంద్రుడు మీనరాశిలోకి ప్రవేశిస్తాడు. మార్చి 21వ తేదీ తెల్లవారుజామున 2గంటల వరకు చంద్రుడు అక్కడే ఉంటాడు. ఇది మీనరాశిలో చంద్రుడు మరియు శుక్రుడి కలయికను సూచిస్తుంది. ఈ కలయిక కొన్ని రాశులవారిపైన సానుకూల ప్రభావాన్ని చూపుతుంది. దీంతో ఆ రాశులు అపారమైన సంపదలను చూస్తారు. మరి ఆ అదృష్ట రాశులు ఏమిటో తెలుసుకుం దాం. ధనస్సు రాశిశుక్రుడు మరియు చంద్రుని యొక్క యుతి ధనుస్సు రాశి వారికి ప్రయోజనకరంగా ఉంటుంది. ఈ సంయోగం ధనుస్సు రాశిలో నాలుగవ గృహంలో జరుగుతుంది. కాబట్టి ఈ సమయంలో వీరు భౌతిక సుఖాలను అనుభవిస్తారు. వాహనాలను, ఆస్తులను కొనుగోలు చేస్తారు. ఈ సమయంలో కెరీర్ పురోగతికి అవకాశాలు ఉన్నాయి. ధనస్సు రాశి వారికి తల్లితో సంబంధం బలంగా మారు తుంది.. కర్కాటక రాశిశుక్రుడు మరియు చంద్రుని యుతి కర్కాటక రాశి జాతకులకు సానుకూలంగా ఉంటుంది. ఈ కలయిక మీ రాశిలోని అదృష్ట గృహంలో జరుగుతుంది కాబట్టి ఈ సమయంలో మీకు అదృష్టం వస్తుంది. ఏదైనా పనులు కానీ, వ్యాపారాలు కానీ చేసేవారు మంచి ఫలితాలను పొందుతారు. వ్యాపార ప్రయోజనాల కోసం ప్రయాణాలు చేసే అవకాశం ఉంది. మతపరమైన కార్యక్రమాలలోనూ, ,శుభకార్యాలలోనూ పాల్గొంటారు.మకర రాశిశుక్రుడు మరియు చంద్రుని యుతి మకర రాశి జాతకులకు అదృష్టాన్ని ఇస్తుంది. ఈ కలయిక మకర రాశిలో మూడవ ఇంట్లో జరుగుతుంది. దీనివల్ల మకర రాశి జాతకులకు ధైర్య సాహసాలు పెరుగుతాయి.

# దుబాయ్‌లో ఇల్లు కొనడం ఇక 'ఆన్‌లైన్ షాపింగ్' అంత ఈజీ ఒకే క్లిక్‌తో



దుబాయ్, యూఏఈ ప్రాపర్టీ మార్కెట్ అంటేనే ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఇన్వెస్టర్లకు హాట్ ఫేవరెట్. అయితే ఇప్పుడు అక్కడ కేవలం భవనాలే కాదు.. 'డిజిటల్ టెక్నాలజీ' కూడా అంతే వేగంగా దూసుకుపోతోంది. ప్రస్తుతం యూఏఈలో జరుగుతున్న 90 శాతం ప్రాపర్టీ డీల్స్ పూర్తిగా ఆన్‌లైన్ పద్ధతిలోనే సాగుతున్నాయి. ప్రభుత్వం రూపొందించిన డిజిటల్ ప్లాట్‌ఫారమ్స్ ద్వారా కేవలం ఒక క్లిక్‌తో ప్రాపర్టీ అసలు యజమాని ఎవరో తెలుసుకోవడం నుంచి.. రిజిస్ట్రేషన్ పూర్తి చేయడం వరకు అంతా ఇంట్లో కూర్చునే చేసేయొచ్చు .పెట్టుబడిదారులకు 'డేటా'నే అసలైన బలంఇప్పుడు ఇన్వెస్టర్లు కేవలం బ్రోకర్లు చెప్పే మాటలు విని డబ్బులు పెట్టడం లేదు. 'డిజిటల్ డాష్‌బోర్డ్'ల సాయంతో ప్రతి ప్రాంతంలో అద్దెలు ఎలా ఉన్నాయి భవిష్యత్తులో ధరలు ఎంత పెరగవచ్చు వంటి వివరాలను స్వయంగా విశ్లేషిస్తున్నారు. ఇక్కడ ప్రాపర్టీలపై సగటున 5 శాతం నుంచి 8శాతం వరకు అద్దె ఆదాయం వస్తుండటం విశేషం. రియల్ టైమ్ డేటా అందుబాటులో ఉండటంతో ఇన్వెస్టర్లు చాలా పారదర్శకంగా నిర్ణయాలు తీసుకోగలుగు తున్నారు .రియల్ ఎస్టేట్ రంగంలో ఇప్పుడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ హవా నడుస్తోంది. ఏఐ ఆధారిత స్మార్ట్ టూల్స్ వేల రకాల డేటాను విశ్లేషించి ఒక ప్రాపర్టీకి సంబంధించిన ఖచ్చితమైన మార్కెట్ ధరను సెకన్లలో చెప్పే స్తున్నాయి. దీనివల్ల ఎక్కువ ధర పెట్టి ఇల్లు కొని మోసపోయే ప్రమాదం దాదాపు సున్నా అని చెప్పవచ్చు. అంతేకాకుండా మీ బడ్జెట్, ఇష్టాలకు తగ్గట్టుగా మీకు సరిగ్గా సరిపోయే ఇల్లు ఏ మార్కెట్‌లో ఉందో కూడా ఈ టూల్స్ వెతికి పెడుతున్నాయి.తక్కువ బడ్జెట్‌లో కూడా ఇల్లు సొంతం చేసుకునే అవకాశంఇప్పుడు దుబాయ్‌లో ఇల్లు కొనాలంటే మీ దగ్గర కోట్లు ఉండాల్సిన అవసరం లేదు. 'ఫ్రాక్షనల్ ఓనర్‌షిప్' అనే కొత్త మోడల్ ఇప్పుడు బాగా పాపులర్ అవుతోంది. దీని ద్వారా ఒక పెద్ద మరియు ఖరీదైన ప్రాపర్టీలో మీరు ఒక చిన్న భాగాన్ని షేర్ రూపంలో కొనుగోలు చేసి ఇన్వెస్టర్ కావచ్చు. తద్వారా ప్రవేశం లభిస్తోంది.

